# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.

## దేవుని ప్రభుత్వము (The Government of God)

జాయిసీ మోరీస్ By Joyce Morris 02/03/1991

ఈ భూమియందంతట స్త్రీ పురుషుల హృదయాలలో దేవుని రాజ్యము స్థాపించబడుతూ ఉంది. ఇది శక్తి చేతను మరియు బలము చేతను కాక ఆయన ఆత్మ చేతనే స్థాపించబడుచున్నది అని ప్రభువు చెప్పుచున్నాడు. ఆయన ఈ భూమి మీద తీర్పు తీర్చి మార్పు తీసుకువస్తున్నాడు. ఆయన ఈ పనిని ఆయన ఆత్మ మరియు ఆయన వాక్యము ద్వారా చేస్తున్నాడు (హెబ్రీ 12:26-28). కొన్ని సంవత్సరాల క్రితం దేవుడు ఒక ప్రవచనం చెప్పడం జరిగింది అది యేమనగా దేవుడు ప్రభుత్వాలను మా సహవాసంలోకి తీసుకువస్తున్నానని చెప్పడం జరిగింది. ఎఫెసీ 6:12 వచనము ద్వారా దేవుడు బోధించే వరకు దీనిని గురించి మాకు సరిగా అర్థం కాలేదు. **"యేలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోక నాధులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము".** ఈ లోకంలో ప్రజలను నియంత్రించడానికి వారు వాడుచున్నటువంటి ఈ లోక సంబంధమైన అధికారాన్ని పడగొట్టి ఆత్మ రాజ్యములో ఆయన ముందుకు అధికారులను తీసుకువస్తున్నాడు. ఈ భూమి మీద శాంతిని నెలకొల్పడానికి ఈ లోక సంబంధమైన ప్రయత్నము జరుగుతుంది కాని శాంతి నెలకొల్పబడటానికి ఒకే ఒక మార్గము యేసుక్రీస్తు మాత్రమే, ఆయన తన ప్రజలలో ఆయన మహిమ కొరకు పనిచేస్తున్నాడు. 1 తిమోతి 2:1-4 **"మనము సంపూర్ణ భక్తియు మాన్యతయు కలిగి నెమ్మదిగాను సుఖముగాను బ్రతుకు నిమిత్తము, అన్నిటి కంటె ముఖ్యముగా మనుష్యులందరి కొరకు, రాజుల కొరకును అధికారులందరి కొరకును విజ్ఞాపనములును ప్రార్ధనలును యాచనలును కృతజ్ఞతా స్తుతులును చేయవలెనని హెచ్చరించు చున్నాను. ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది. ఆయన మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించు చున్నాడు."** కీర్తనలు 149 వ అధ్యాయము 5 నుండి 9 వచనాలు వరకు కూడా చదవండి, ఇవి చాలా ప్రాముఖ్యమైనవి. దేవుడు ఆయన ప్రభుత్వాన్ని లేవ నెత్తుచున్నాడు. మీరే ఆయన ప్రభుత్వము. ఈ భూమి మీద రాజ్యము చేయుడానికి మరియు పరిపాలించడానికి మనమే రాజులము మరియు యాజకులమై యున్నాము. ప్రకటన 5:9-10. దేవుడు మొదట భూలోక నాధుల విషయంలో జోక్యము చేసుకుంటున్నాడు ఎందుకనగా ఈ భూమి మీద మానవ జాతికి శాంతిని తీసుకు రావడానికి ఆయన రాజ్యాన్ని మరియు ఆయన ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాడు. మీరు గమనించినట్లయితే, అధికారులకు పరిచర్య చేయడానికి దేవుడు ఆయన సేవకులను వాడుకుంటున్నాడు. దేవుడు ఆయన పరిచర్య ద్వారా అధికారులను మరియు రాజులను సరిచేసినప్పుడు గొప్ప సమాధానము ఈ భూమి మీద కలుగుతుంది. మనము రాజులముగా ఉండి దేవుని మనస్సు కలిగి గొప్ప అధికారముతో పరిపాలన చేస్తాము. దేవుని రాజ్యములో ఉన్నటువంటి సమాధానము, కృప, క్షమాపణ మరియు నిత్య శాంతిలోనికి ప్రజలు వెళ్లునట్లుగా దేవుని అధికారముతో, శక్తితో కూడిన పరిచర్య మన ద్వారా జరిగించబడుతుంది కీర్తనలు 149:5-9.

దేవుడు మనకు తెలియచేస్తున్నదేమనగా మనమే ఆయన ప్రభుత్వముగా ఈ భూమి మీద ఆయన స్థాపిస్తున్నాడు. సహజంగా ప్రజలే ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారు. కాని దేవుడు ఆయన స్వంత ప్రభుత్వాన్ని ఆయనే ఎన్నుకుంటాడు. యెషయా 9:6 లో ఈ విధంగా చెప్పబడింది, ఆయన ప్రభుత్వము "ఆయన భుజము మీద మోపబడింది". ఆయన ప్రభుత్వానికి ఆయనే పైవాడు మరియు ఆయన ప్రభుత్వము "షోల్డర్

మినిస్ట్రీ'' అయి ఉంది. ఆయన పరిచర్య చేస్తున్నాడు మరియు ఆయన ప్రభుత్వాన్ని ఆయన అధికం చేస్తున్నాడు. అది ఇక్కడ మాత్రమే కాదు ప్రతిచోట అనగా భూమి యందంతట దేవుడు ఆయన ప్రభుత్వాన్ని స్థాపించుచున్నాడు. దేవునికే మహిమ. **ఇది స్థాపించబడుచూ ఉన్నది**. యేసుక్రీస్తు ద్వారా రాజుల యొక్క చెరసాలనుండి దేవుడు మనలను బయటకు తెచ్చియున్నాడు. ఆయన మనలను పూర్తి విశ్రాంతిలోనికి తెచ్చినప్పటినుండి మనలను ఆయన సింహాసనముమీద కూర్చుండబెట్టు చున్నాడు. ఆయన వాక్యము ఈ భూమి మీద ఆయన రాజ్యాన్ని స్థాపించుచున్నది. ఆయన రాజ్యము అనగా నీతియు, సమాధానము పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై యున్నది. యోసేపు చెరసాల నుండి బయటకు తేబడిన తరువాత ఈజిప్టు రాజుగా ఫరో చేత నియమించబడ్డాడు. ఇశ్రాయేలీయులను కూడా పరిపాలించాడు. దేవునికే మహిమ!

మనము ఈ భూమి మీద రాజులము మరియు యాజకులము అయినట్లయితే, ఈ మొత్తం ప్రపంచానికి మనమే రాజులము అనే విషయాన్ని అర్థం చేసుకోవాలని దేవుడు కోరుచున్నాడు. ప్రభుత్వము అనగా పరిపాలించుట. దేవుడు మొదట మన జీవితాలను మరియు మన మనస్సులను పరిపాలిస్తాడు. తరువాత మన భావాలను మరియు ఉద్రేకాలను పరిపాలించే స్థలానికి మనలను నడిపిస్తాడు. మన భావాలు మరియు మన ఉద్రేకాలలోనే నిలిచియున్నట్లయితే, దేవుడు కోరుకున్నట్లుగా ఆత్మీయ రాజ్యములో మనము పరిపాలన చేయలేము. మత్తయి 10:19-20 లో మనము ఈ లోక రాజులు మరియు పరిపాలకుల ఎదుటికి తీసుకుని రాబడతాము అని చెప్పబడింది. దేవుని పరిశుద్ధుల విషయంలో ఇప్పటికే ఇది జరుగుచూ ఉంది. వారు మిమ్మును అప్పగించునప్పుడు ఏలాగు మాటలా డుదుము? యేమి చెప్పుదుము అని మీరు చింతింపకుడి అని కూడా యేసు చెప్పుచున్నాడు. ఆ సమయంలో యేమి చెప్పవలెనో దాని గురించి మీరు ఆలోచించవద్దు అని ఆయన ఎందుకు చెప్పుచున్నాడు అనగా ఆయన యేమి చెయ్యాలని ఆశిస్తున్నాడో అది ఆయన తలంపు ప్రకారమే జరగాలి గాని మన తలంపుల ప్రకారం జరగకూడదు. ఆయనతో మనము ఏకమై ఉన్నప్పుడు దేవుడే మన ద్వారా మాట్లాడతాడు. ఆయన ఆలోచనలు ఆయన ఏదైతే చేయాలని తీర్మానించి యున్నాడో దానిని నెరవేర్చినప్పుడు అక్కడ శాంతి నెలకొల్పబడుతుంది. ఈ దినాలలో ఈ విధంగా ప్రపంచంలో శాంతి నెలకొల్ప బడుచున్నది. దేవుడు ఆయన ఆలోచనలు, ఆయన ప్రణాళికలు మరియు ఆయన కార్యములను ఈ లోక పరిపాలకులలో ఉంచుచున్నాడు. ఈ మధ్యకాలంలో జరిగిన పర్షియన్ గల్ఫ్ వార్ లో కూడా నాయకుల మనస్సులలో ఆయన తలంపులను ఉంచుచున్నాడు. ఆయన ఆత్మ వలన ఆయన వాక్యముతో ఈ కార్యాన్ని చేస్తున్నాడు. దేవుని వాక్యము ఆయన ప్రజల మనసుల్లోనికి బాణముల వలె పంపబడుచూ ఉన్నది, మరియు ఈ బాణములు ( ఆయన వాక్యము) వ్యర్థముగా తిరిగి రాదు. హల్లెలూయా! ఎవరైతే తమ హృదయాలు సున్నతి చేయబడటానికి దేవునికి అవకాశమివ్వలేదో అలాంటి ప్రజలు ఈ ప్రపంచాన్ని పరిపాలించడానికి ఉపయోగించబడరు అని దేవుడు నాకు చూపిస్తున్నాడు. యాజకులైనటువంటి జాదోకు కుమారులైన లేవీయులను దేవుడు నాకు గుర్తు చేసియున్నాడు. దేవుని పరిశుద్ధ స్థలములో ప్రవేశించడానికి దేవుడు వారిని మాత్రమే ఎన్నుకున్నాడు ఎందుకనగా దేవుడు వారి హృదయాలను సున్నతి చేయడానికి వారు అనుమతించారు కాబట్టి. యెహెజ్కేలు 44 లో దేవుడు చాలా కోపపడ్డాడు ఎందుకనగా యాజకులు శరీరమందును, హృదయమందును సున్నతి లేని అన్యులను పరిశుద్ధ స్థలములోనికి అనుమతించినందున. పరిశుద్ధ స్థలము అనగా క్రీస్తు మనస్సు. చాలా మంది తమ హృదయాలు సున్నతి చేయబడకుండానే ఆపరేట్ చెయ్యాలని ఆలోచిస్తారు. దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానము "శాశ్వత నిబంధన" ఈ నిబంధన యొక్క అర్థము ధర్మశాస్త్ర సంబంధమైన పాత సున్నతి కాదు ఇది ఆత్మసంబంధమైనది. ఇక్కడ ఆచారాలు, సిద్ధాంతాలు ఉండవు. కొలస్సీ 2:12 లో చెప్పబడినట్లుగా మనము దేవుని చేత సున్నతి చేయబడ్డాము. మన మనస్సు మరియు మన హృదయము సున్నతి చేయబడింది. కొంతమంది తమ స్వచిత్తాన్ని చేస్తూనే క్రీస్తుతో కూడా పరిపాలించగలము అని అనుకుంటారు. అది ఎప్పటికీ సాధ్యం కాదు. దేవుని అతిపరిశుద్ధ స్థలములో పని చేసేటటువంటి భాగ్యము జాదోకు కుమారులైనటువంటి లేవీ యాజకులకు మాత్రమే అనుగ్రహింపబడింది. ఇతర యాజకులు గేటు దగ్గర ఉండడం మరియు ఇతర పనులను నిర్వర్తించేవారు.

పరిశుద్ధ స్థలములో పరిచర్య చేయడానికి వారు అనుమతించబడలేదు. ఎందుకనగా వారు వారి మనస్సులను, హృదయాలను సున్నతి చేయడానికి తిరస్కరించారు. కాబట్టి ఇంకా శరీరాశలలో జీవించుచున్నవారు దేవుని కొరకు పనిచేయడానికి అర్హులు కారు. జాదోకు అనగా ''నీతి మరియు సత్యము''. మనస్సు మరియు హృదయముతో ఆయన డీల్ చెయ్యడానికి కారణము ఆయన రాజ్య స్థాపన ఆయన మనస్సు ద్వారానే చేయబడుతుంది. అపవిత్రమైన మనస్సుతో ఆయన మనస్సు ఏకీభవించదు. శరీర సంబంధమైన మనస్సు ద్వారా ఆయన రాజ్య స్థాపన జరుగుట అసంభవం. ఔను, మనము "దేవుని నీతియై" యున్నాము. ఔను, మనము ''దేవునిలో పరిశుద్ధుల''మై ఉన్నాము. మన మనస్సు మరియు హృదయము సున్నతి చేయబడటానికి మనస్ఫూర్తిగా ఇష్టపడినప్పుడు దేవుడు మనలను ఆయన పాత్రలుగా వాడుకుంటాడు. ''సత్యము, నీతి, పరిశుద్ధత మరియు సత్ప్రవర్తన అనే ఈ విషయాలను గురించి ఆలోచించండి''.

క్రీస్తు మనస్సుకు వ్యతిరేకముగా మనము పనిచేయడం వల్ల మన మనస్సులు వ్యతిరేకమైన ఆలోచనలతో నింపబడుతున్నాయి. నీలో వ్యతిరేకమైన తలంపులను వేరులతో సహా గొడ్డలితో పెరికివేసి, ఇక ఎన్నటికి అలాంటి తలంపులు నీ మనస్సులో ఉండకుండ చేసేటటువంటి సమయం ఆయన తీసుకువస్తున్నాడు. అప్పుడు ప్రతి సమయమందును, రాత్రి మరియు పగలు ఎల్లప్పుడు క్రీస్తు మనస్సుతోనే నీవు పనిచేస్తావు. ఉదయాన్నే క్రీస్తు మనస్సుతో నీవు మేల్కొంటావు, క్రీస్తు మనస్సుతోనే రోజంతా నడుస్తావు. దేవుడు నాతో ఇలా మాట్లాడుట మొదలు పెట్టాడు, జాయిసీ, నీవు నా ఆత్మకు విధేయత చూపించడాన్ని బట్టి ఇక నీ మనస్సులో వ్యతిరేక ఆలోచనలు ఉండనే ఉండవు. వ్యతిరేక ఆలోచనలనే వరదతో నీవు ముంచివేయబడకుండ, అనుకూల ఆలోచనలతో నీవు నింపబడే స్థలానికి నిన్ను నేను తీసుకువస్తున్నాను. హల్లెలూయ! నీ మనస్సును శుద్ధి చేయడం కొరకు నా వాక్యమనే నీళ్ల ప్రవాహాన్ని తీసుకు వచ్చాను. నోవహు కాలం నాటి పరిస్థితులను చూచినట్లయితే, నరుల హృదయము చెడిపోయినది, వారి ఆలోచనలు చెడ్డవైనందున, దేవుడు నరులను చేసినందుకు పశ్చాత్తాపపడినట్లు చూస్తాము. అందువలన దేవుడు అక్కడ జలప్రళయాన్ని తీసుకు రావలసి వచ్చింది. ఈ జల ప్రళయం యేమి చేసింది అనగా చెడు ఆలోచనలను నాశనం చేసింది. అదే విధంగా దేవుని వాక్యమనే జల ప్రవాహము మన మనసులలో ఉన్న చెడ్డ తలంపులను నాశనము చేయును. ఈ విధంగా చెడు తలంపులనుండి విడుదల పొంది, ఆత్మలో అత్యున్నత స్థానానికి మనము చేరగలుగుతాము.

నోవహు వలె, మోషే కూడా తన కాలంలో చాలా గొప్పగా వాడబడ్డాడు. అతడు నీతి, న్యాయము కలిగి దేవునితో నడిచాడు. మోషే అనగా పరిపూర్ణ వ్యక్తిత్వం గలిగిన మానవుడు. నోవహు అతని తరములో పరిపూర్ణ వ్యక్తిత్వం గలిగిన మానవుడు మరియు అతడు దేవునితో నడచిన వ్యక్తి. నోవహు అనగా ''విశ్రాంతి, నెమ్మది, ప్రశాంతత, సమాధానము మరియు శాంతి''. ఇది మనస్సు యొక్క విధానము. నీ మనస్సు పూర్తి విశ్రాంతి, శాంతి మరియు సమాధానములో ఉన్నప్పుడు, నీవు నివసించే ప్రదేశమంతా సమాధానముతో నింపడానికి అవకాశ మేర్పడుతుంది.

మనము యుద్ధములో ఉన్న ప్రజలము కాదు. యుద్ధములో విజయాన్ని పొందుకున్న ప్రజలము. దిద్దుబాటు మరియు సమాధానము అనే పరిచర్య చేయడానికి రాజులు మరియు యాజకులుగా ఆత్మలో ఉన్నత స్థితికి వెళ్లాలని దేవుడు కోరుచున్నాడు. దేవుడు దిద్దుబాటును మరియు సమాధానమును తీసుకువస్తాడు. ఇది నీతియుక్తమైన తీర్పు. ఈ విధంగా దేవుని రాజ్యము ఈ భూమి మీద స్థాపించబడుతుంది.

మీరు దేవుని ప్రభుత్వమై యున్నారు. మీరు దేవునిలో ఉన్నప్పుడు దేవునిలో మీరు యేమైయున్నారో, మీ బాధ్యత యేమిటో మీరు అర్థం చేసుకుంటారు. మనము భూమిమీద ఉన్నటువంటి సహజ ప్రభుత్వమునకు సంబంధించిన వారము కాదు, సర్వోన్నతుడైన దేవుని ప్రభుత్వానికి చెందిన వారము మరియు సమస్తజాతులకు ప్రభుత్వమై యున్నాము. దేవునికే మహిమ. దేవుడు సమస్త జాతుల వారిని పరిపాలించును మరియు ఆ సమస్త జాతుల వారు మీ వారసత్వమై యున్నారు అని ప్రభువు మీతో చెప్పుచున్నాడు. యేసుక్రీస్తు భూమి మీదను, పరలోకమందును సమస్త అధికారాన్ని కలిగియున్నాడు. హల్లెలూయ! అనేకమంది సభ్యులతో కూడిన సంఘంలో ఆయన ఒక్కడే రాజుగా మరియు యాజకుడుగా ఉండి, ఈ భూమి మీద ఆయన ఉద్దేశ్యాన్ని

స్థాపిస్తున్నాడు, దీనిని ఎవ్వరూ ఆపలేరు. ఆయన ప్రభుత్వమై యున్న మీరు ఎలా ఉండాలని ఆయన కోరుకుంటున్నాడో అలా ఉండగలగాలి. పైన చెప్పుకున్నట్లుగా ఆయన పరిచర్య కొరకు దేవుడు ఈ లోక సంబంధమైన పరిపాలకులను తీసుకు రావడం లేదు. ఆత్మ రాజ్యములో ఉన్నటువంటి ఆయన బిడ్డలనే పరిపాలకులుగా తీసుకు వస్తున్నాడు. ఆఫ్రికా లేదా సోవియట్ యూనియన్ పరిపాలకులతో మాట్లాడటానికి మనము వారి దగ్గరకు వెళ్లనవసరం లేదు. ఆత్మ వారిని మన యొద్దకు తీసుకుని వచ్చును లేదా మనలనే వారి యొద్దకు తీసుకొని వెళ్లును. మనము వారి యొద్దకు వెళ్లడానికి ముందుగానే దేవుడు ఈ ప్రపంచం కోసం యేమి చేయాలనుకుంటున్నాడో దానిని వారి మనసుల్లో ఉంచుతాడు. ఇదే ప్రభువు దినము. ఈ ప్రపంచానికి నేనే దేవుడను, యే మానవుడు దేవుడుగా ఉండబోడు, నేనే దేవుడను అని ప్రభువు చెప్పుచున్నాడు. దేవునికే మహిమ! నేను ప్రభువుతో అన్నాను, ప్రవచనం ఇప్పటికే నెరవేర్చబడింది. నీ ప్రభుత్వం నీ బిడ్డలమైనటువంటి మా ద్వారా విస్తరించబడింది. వారు నీ యొద్దకు వస్తున్నారు, వస్తున్నారు, వస్తూనే ఉన్నారు.

పరిశుద్ధులారా నా మాట వినండి, అమెరికా ప్రభుత్వం మొత్తం ప్రపంచాన్నే ప్రభావితం చేస్తుంది. ఇది మొదట సహజ సంబంధంగా చేస్తుంది, తరువాత ఆత్మ సంబంధంగా చేస్తుంది. ఈ దినాలలో దేవుడు యేమి చేస్తున్నాడో దాని కొరకు యునైటెడ్ స్టేట్స్‌నే ఎందుకు వాడుకుంటున్నాడో మీరు ఆలోచన చేశారా? అమెరికా ప్రభుత్వము మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తుంది, దేవుని ప్రభుత్వము అమెరికా ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తుంది. మా అవసరతలు మరియు మా సమస్యలు చాలా స్వల్పమైనవి. యెషయా 9:6 **"యేలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింప బడెను ఆయన భుజము మీద రాజ్యభారముండును".**

మనకొరకు క్రీస్తు జన్మించాడు. మనకు కుమారుడు అనుగ్రహింప బడెను. మన భుజములమీద రాజ్య భారముండెను. మీరు దేవుని ప్రభుత్వమై యున్నారు. సంఘము లేదా చర్చి ఈ ప్రపంచాన్ని పరిపాలించాలని దేవుడు ఉద్దేశించి యున్నాడు కాని సంఘము ఆ విధంగా చేయలేకపోవుచున్నది. సంఘము మత కట్టుబాట్లు మరియు సిద్ధాంతాలతో బంధించబడి ఉంది. అంతేకాకుండా సంఘ పద్ధతిలో ఎవరు సరైనవారు, ఎవరు సరైనవారు కాదు అనే విషయాలమీద వారిలో వారు పోట్లాడుకునే వారుగా ఉన్నారు. వారు సాతానుతో యుద్ధాన్ని కలిగియున్నారు. సిలువలో సాతానుడు ఓడిపోయాడు అనే విషయాన్ని వారు తెలుసుకోవలసి ఉంది. వాడితో యుద్ధము మాని, దేవుడు యేమి చేస్తున్నాడో దానిలో వారు ఉన్నట్లయితే, నిజంగా మనము దేవునితో కలసి ఈ ప్రపంచాన్ని పరిపాలించ గలము. ఈ ప్రపంచాన్ని పరిపాలించడానికి మరియు నడిపించడానికి దాన్ని మన స్వాధీనములో ఉంచుకోవాలనేది దేవుని ఉద్దేశ్యమై యున్నది.

"మీరు క్రీస్తు రాయబారులై యున్నారు" అని పౌలు చెప్పుచున్నాడు అది నిజము కాదా? శుభవార్త యేమనగా మీరు క్రీస్తుకు రాయబారులై యున్నట్లుగానే, ఈ మొత్తం ప్రపంచానికి రాయబారులై యున్నారు కేవలం రష్యాకు మాత్రమే కాదు. నీవు సహజ సంబంధంగా ఒక స్టేట్ కు మాత్రమే గవర్నర్ వు కాదు, ఆత్మ సంబంధంగా నీవు మొత్తం ప్రపంచానికే గవర్నర్‌వు. ఆత్మ రాజ్యములో నీవు ఒక దేశమునుండి మరొక దేశానికి, ఆ తరువాత మరొక దేశానికి వెళ్లి పరిచర్య చేస్తున్నావనే సంగతిని నీవు ఆలోచించ గలుగుచున్నావా? దేవుడు మీ ద్వారా మొత్తం ప్రపంచానికి కౌన్సలింగ్ చేస్తున్నాడు. మీరు ఆయన ఆత్మతో నింపబడినప్పుడు వివిధ రకాలైన ప్రజల యొద్దకు ఆయన మిమ్ములను తీసుకు వెళతాడు. దేవుడు మీద్వారా వారికి పరిచర్య చేస్తున్నాడు.దేవుడు ఆయన జ్ఞానాన్ని, వివేకాన్ని మరియు ఆయన తలంపులను వారికిస్తున్నాడు, కొంతమంది అవి వారి స్వంత ఆలోచనలు అని అనుకుంటారు. యెషయా 9:7 **"ఇది మొదలుకొని మితి లేకుండా దానికి వృద్ధియు క్షేమమును కలుగునట్లు సర్వకాలము దావీదు సింహాసనమును రాజ్యమును నియమించును. న్యాయము వలనను నీతి వలనను రాజ్యమును స్థిరపరచుటకు అతడు సింహాసనాసీనుడై రాజ్య పరిపాలన చేయును".** ఈ భూమి ఆయన మహిమతో నింపబడేంత వరకు ఆయన రాజ్యము వృద్ధి చెందుతూనే ఉంటుంది. ఆయన పరిచర్యకు అంతము లేదు అని ఈ వాక్యము చెప్పుచున్నది. శరీర సంబంధంగా ఉన్నట్లయితే యాజకులముగా ఉండలేము కాని ఆయన శక్తితో నింపబడినప్పుడు ఈ సువార్తకు అంతము లేదు. గతంలో చాలా మంది ప్రజలు రాజులుగా ఉండాలని ఆశించేవారు.28

సంవత్సరాల క్రితం రాజు మరియు యాజకుడుగా ఉన్నటువంటి ఒకాయన సందేశాన్ని నేను జ్ఞాపకం చేసుకోగలను. దానిని బట్టి చాలా మంది రాజులుగా ఉండటానికి ఆశించారు కాని యాజకులుగా ఉండటానికి ఇష్టపడలేదు. రాజు కావడానికి ముందుగా యాజకుడుగా ఉండాలి. యాజకుడు వినయము కలిగి తండ్రి యైన దేవునికి మరియు తన ప్రజలకు పరిచర్య చేస్తాడు. ఈ విధానంలోనే ఆయన నీలో వృద్ధి అగుచూ నీలో ఆయన ప్రభుత్వాన్ని కూడా వృద్ధి చేస్తాడు. దేవుడు ప్రజలను వారి పాపములనుండి విడిపిస్తాడు తత్ఫలితంగా వారు సమాధానముతో నింపబడతారు. నేను భయము చేత కాక సమాధానముతో కంట్రోల్ చెయ్యబడాలని కోరుకుంటున్నాను. పరిశుద్ధుడు మరియు నీతిమంతుడైన దేవుడు తన ప్రేమ, సమాధానము మరియు నీతితో తన ప్రజలను కంట్రోల్ చేయును. ఆదికాండము 14 వ అధ్యాయములో అబ్రహాము ఆ ఐదుగురు రాజులను కలిసి వారిని ఓడించిన తరువాత యాజకుడైన మెల్కెసెదెకును కలిసిన సంగతిని గురించి దేవుడు నాతో మాట్లాడి యున్నాడు. దేవుడు నాకు చూపించిన ప్రతి తలంపును దేవుని శక్తి ద్వారా రాజైనటువంటి క్రీస్తుకు అప్పగిస్తాను. నన్ను ఇబ్బంది పెట్టే ఏ విధమైన తలంపు అయినా నేను దానిని మెల్కెసెదెకు యాజకత్వ పరిచర్య దగ్గరకు తీసుకు వెళ్లడానికి దేవుడు సహాయం చేస్తాడు. క్రీస్తుకు సంబంధించనిది ఏదైతే నీలో ఉందో దానిని నీలోనుండి దేవుడు నాశనం చేసి, నీవు ఎక్కడికి వెళ్లినా అక్కడ నీ ద్వారా సమాధానం తీసుకు రాబడుటకు నీవు పంపించబడతావు.

మత్తయి 10:16 **" ఇదిగో తోడేళ్ల మధ్యకు గొఱ్ఱెలను పంపినట్టు నేను మిమ్మును పంపుచున్నాను"**. క్రీస్తు గొఱ్ఱెపిల్ల యై యున్నాడు కాబట్టి గొఱ్ఱెపిల్ల స్వభావముతో మనలను తోడేళ్ల మధ్యకు పంపుచున్నాడు. **"గనుక పాముల వలె వివేకులును పావురముల వలె నిష్కపటులునై యుండుడి"**. ఈ విధంగా తోడేళ్ల మధ్యకు వెళ్లడం ద్వారా మనకు హానికరము కాదు ఎందుకనగా మనము జీవము జీవము జీవమును గురించి పరిచర్య చేయుచున్నాము. 17 వ వచనము **"మనుష్యులను గూర్చి జాగ్రత్త పడుడి; వారు మిమ్మును మహా సభలకు అప్పగించి తమ సమాజ మందిరములలో మిమ్మును కొరడాలతో కొట్టింతురు. 18 వీరికిని అన్యజనులకును సాక్ష్యార్థమై నా నిమిత్తము మీరు అధిపతుల యొద్దకును రాజుల యొద్దకును తేబడుదురు"**. దేవుని ఆత్మలోనికి మనము వెళ్లినప్పుడు రాజుల యొద్దకు అధిపతుల యొద్దకు తీసుకుని వెళ్లబడతాము. ఎంత గొప్ప సాక్ష్యం? 19 నుండి 20 వచనాలు **"వారు మిమ్మును అప్పగించినప్పుడు ఏలాగు మాట్లాడుదుము యేమి చెప్పుదుము అని చింతింపకుడి. మీరేమి చెప్పవలెనో అది మీకు ఆ గడియలోనే అనుగ్రహింపబడును. మీ తండ్రి ఆత్మ మీలో ఉండి మాటలాడుచున్నాడే గాని మాటలాడు వారు మీరు కారు"**.

ఆయన చిత్తాన్ని మరియు ఆయన ఉద్దేశ్యాన్ని ఖచ్చితంగా నెరవేర్చడానికి ఆయన మనలో మన ద్వారా మాట్లాడతాడు. కీర్తనలు 22:27-29 **" భూదిగంతముల నివాసులందరు జ్ఞాపకము చేసుకొని యెహోవా తట్టు తిరిగెదరు అన్యజనుల వంశస్థులందరు నీ సన్నిధిని నమస్కారము చేసెదరు రాజ్యము యెహోవాదే అన్యజనులలో యేలువాడు ఆయనే. భూమి మీద వర్ధిల్లుచున్న వారందరు అన్నపానములు పుచ్చుకొనుచు నమస్కారము చేసెదరు. తమ ప్రాణము కాపాడుకొనలేక మంటి పాలగు వారందరు ఆయన సన్నిధిని మోకరించెదరు"**. వారు యేమై యున్నారో, వారు ఎక్కడనుండి వచ్చారో అనే విషయాలు వారి జ్ఞాపకములోనికి వచ్చునట్లుగా దేవుని ఆత్మ మాట్లాడుచున్నాడు. మీరు క్షమించ బద్ధారు, సమాధానపరచ బద్ధారు. నా యొద్దకు రండి, నా వెలుగులోనికి రండి అని ప్రభువు చెప్పుచున్నాడు.

వారు జ్ఞాపకము చేసుకుని తిరిగి ప్రభువు దగ్గరకు వస్తారు. సమస్త జాతుల వారు ఆయనను ఆరాధిస్తారు. రాజ్యము ఆయనది, ఆయనే సమస్త జాతులను పరిపాలిస్తాడు. నీవు ఆయనతో ఐఖ్యమై యున్నప్పుడు నీ మనసును ఆయన పరిపాలిస్తాడు. ఆయన మూలమునను ఆయన ద్వారాను ఆయన నిమిత్తమును సమస్తమును కలిగియున్నవి (రోమా 11:36). దేవుని యొద్దకు తిరిగి వచ్చినప్పుడు నీలో సమాధానము తప్ప యుద్ధములు ఉండవు. వారు దేవుని యొద్దకు ఎలా తిరిగి వెళతారు? మనము దేవుని ఆత్మతో నింపబడినప్పుడు దేవుడు మనలను పరిపాలకుల యొద్దకు తీసుకువెళతాడు. వారి మనసుల్లో మరియు రాజ్యాల్లో యుద్ధములు ఉంటాయి. అయితే అవి దేవుని ప్రేమ ద్వారా డీల్ చెయ్యబడతాయి. దేవుని

వెలుగు ప్రకాశించబడుట వలన వారు చీకటి సంబంధంగా కాక వెలుగు సంబంధంగా పరిపాలన చేస్తారు. పరిపాలకులు దేవుని యొద్దకు తిరిగి వెళ్లినప్పుడు మిగిలిన ప్రజలందరూ కూడా దేవుని యొద్దకు తిరిగి వెళ్లగలుగుతారు. అప్పుడు ఆ స్థలమంతా సమాధానముతో నింపబడుతుంది. ఎందుకు అక్కడ సమాధానము వచ్చింది అనగా వారు అందరూ దేవుని యొద్దకు తిరిగి వెళ్లారు కాబట్టి. దేవుడు ఎక్కడ ఉన్నాడో గెస్ చెయ్యండి. ఆయన మీలోనే ఉన్నాడు. ఆశ్చర్యం లేదు ఆయన రాజ్యం మీలోనే ఉంది.

ఈ భూమి దేవుని ప్రభుత్వంతో నింపబడినటువంటి మొత్తం పిక్చర్ ని నేను చూస్తున్నాను. గవర్నమెంట్ అనగా దేశ వ్యవహారాలను కంట్రోల్ చెయ్యడం లేదా పరిపాలించడం అని అర్థం. ఒక రాష్ట్ర గవర్నరు ఆ రాష్ట్రానికి మాత్రమే పరిమితం. అది సహజ సంబంధమైనది. <u>దేవుడుప్రపంచంలోని అన్ని జాతుల వారికి గవర్నర్ అయి ఉన్నాడు.</u> దేవుడు మిమ్ములను వాడుకొని ప్రజలకు శాంతిని తీసుకొని వస్తున్నాడు. 2 కొరింథీ 10:4-6 *"మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావు గాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయ జాలినంత బలము కలవై యున్నవి. మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి, మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతి దండన చేయ సిద్ధపడి యున్నాము".* చెరనుండి విడుదల పొందిన తరువాత నీవు అనుభవించిన బాధలను నీవు తలచుకోవలసిన పనిలేదు. అలా గనుక నీవు తలచుకున్నట్లయితే తిరిగి వెనుకటి స్థితికి నీవు వెళ్లిపోతావు. యోసేపు చెరనుండి బయటకు వచ్చిన తరువాత అతని బాధలను అతని మనస్సులో నుండి తీసి వేసాడు (ఆదికాండము 39). మన జీవితంలో మన మెదుర్కొన్నటువంటి ఇబ్బంది కరమైన పరిస్థితుల మీద దృష్టి పెట్టడం మాని, వాటినుండి నూతన విషయాలు నేర్చుకోగలగాలి. ఈ లోకాన్ని మనం పరిపాలించాలి గాని ఈ లోకస్థుల చేత మనం పరిపాలించ బడకూడదు. ఈ ప్రాముఖ్యమైన సమయంలో ఈ ప్రపంచం ఎదుర్కొనేటటువంటి సంక్షోభాన్ని అదే సమయంలో మన బాధ్యతను మనం గుర్తెరగాలి. కొంతమందికి ఈ వాక్యము ఎగతాళిగా ఉండవచ్చు. ఈ ప్రపంచము అంతమయ్యే సమయానికి వచ్చింది అని క్రైస్తవులందరూ కూడా ప్రకటిస్తున్నారు. దేవుని సంఘం ఎత్తబడుటను గురించి సిద్ధపడండి అని వారు చెప్పుచున్నారు. పరిశుద్ధులారా, సిద్ధపడి ఉండండి ఎందుకనగా వారు అనుకున్న విధానములో సంఘము ఎత్తబడదు అనే విషయం వారు గ్రహించగలుగునట్లు దేవుని ఆత్మ వారిని తాకాలి. దేవుడు లేవనెత్తుతున్నటు వంటి ఈ పరిచర్య వారి మనసులకు సమాధానము తీసుకు వస్తుంది. శ్రమల కాలము అనే భయములో ఈ ప్రపంచాన్ని వారు చూస్తున్నారు. ఈ ప్రపంచాన్ని ఆయన కాల్చివేస్తున్నాడు అనగా నీలో నాలో ఉన్నటువంటి ప్రతి మూలకాలను (సిద్ధాంతాలను మరియు సూత్రాలను) ఆయన కాల్చివేస్తున్నాడు. ఆదికాండము 42 వ అధ్యాయము ధాన్యము ఐగుప్తులో ఉందని యాకోబు చూచెను. కష్ట సమయంలో యోసేపు ఉన్నత స్థితిలో ఉంచబడ్డాడు. అతని దగ్గర మాత్రమే ఆహారముంది. ఈ భూమి మీద పరిపాలన చేయడానికి రాజులను మరియు యాజకులను ఆయన లేవనెత్తుచున్నాడు. ఈ ప్రపంచమంతా అవ్యక్తస్థితిలో ఉంటుండగా ఆయన పరిశుద్ధులు ఆకాశంలోని మేఘాలలో ఉండి పరిపాలన చేస్తారని గాని లేదా పాటలు పాడుకుంటూ దేవుని స్తుతిస్తూ ఉంటారని గాని ఆయన చెప్పలేదు. భూమి మీద ఈ ప్రపంచమంతా నాశనమై పోతుంటే మధ్యాకాశంలో కూర్చుని చూడటం అనేది ఎంత ఎగతాళిగా ఉంటుంది? దీని కంటె దేవుడు గొప్పవాడు కాడా? ప్రపంచం ఇలాంటి పరిస్థితిలో ఉన్నప్పుడు దేవుడు విడిపించేవారిని లేవనెత్తుతాడు. దేవుడు విడిపించడానికి సమర్థుడు అనే విషయాన్ని సంఘం నమ్మలేక పోతుంది. సంఘంలో ఉన్న చాలామంది తప్పించుకోవడానికి ఆశిస్తున్నారు. ఎత్తబడే సిద్ధాంతాన్ని ఇగో ప్రత్యక్షత అని నేను పిలుస్తాను అది నేను అనే భావాన్ని కాపాడుతుంది. శరీర సంబంధమైన మనస్సు ఎప్పుడూ కూడా శరీరాన్ని కాపాడుకోవడానికే ప్రయత్నిస్తుంది. శరీర సంబంధమైన మనస్సు ఈ విధంగా ఆలోచిస్తుంది తండ్రీ నన్ను క్షమించు, నేను సిద్ధముగా ఉన్నాను, నన్ను నీ రాకడలో ఎత్తబడునట్లు చేసి మేఘాలలో నన్ను భద్రపరచు అని అంటుంది. ఆ విధంగా జరుగదు. యోసేపు ఈజిప్టులో ఉన్న సమయంలో వచ్చిన శ్రమలో దేవుడు ఇశ్రాయేలీయులను దీనత్వములోనికి తీసుకు వచ్చాడు.

వినయము గల వారు విని సంతోషిస్తారు అని బైబిలు చెప్తుంది. చర్చిలో చాలా మంది వినడం లేదు. మతము సిద్ధాంతాలు మరియు ఆచారాలతో వారిని కట్టి పడేస్తుంది. ఇదే ప్రభువు దినము ఆత్మీయ రాజ్యములో మనలను ఉన్నత స్థితికి తీసుకు వెళ్లడానికి ఆయన కారకుడై యున్నాడు (ఎఫెసీ 2:6).

యోసేపు సహోదరు లందరు విరగగొట్టబడ్డారు మరియు దీనత్వములోనికి తీసుకొని రాబడ్డారు. కరవు కారణంగా వారున్న స్థలములో వారికి ఆహారము దొరకలేదు. ఆహారమున్న చోటికి వారు వెళ్లవలసిన అవసరం ఏర్పడింది. ఐగుప్తులో ఆహారముంది. యోసేపు ఉన్న చోట ఆహారముంది. యేసేపు పాపులతో ఉన్నాడు ఆయనే ఆహారమివ్వ వలసి ఉంది. ఇప్పుడు కూడా అదే జరుగుతుంది. వారు దీనత్వములోనికి వచ్చారు. యాకోబు తన కుమారులను చూచి అంటున్నాడు మీరెందుకు ఒకరి నొకరు చూసుకుంటున్నారు? కొంతమంది నాయకులతో దేవుడు మాట్లాడుచున్నాడు కలల ద్వారానేమి లేక మరొక విధంగానేమి వారితో ఆయన డీల్ చెయ్యడానికి ఇష్టపడుచున్నాడు. కొంతమంది క్రీస్తు సంఘ నాయకులతో కూడా దేవుడు మాట్లాడుచున్నాడు, "ఒకరి వైపు మరొకరు ఎందుకు చూస్తున్నారు మీరు పొందుకున్నటువంటి ప్రత్యక్షతలను ఒకరితో ఒకరు పంచుకోండి అని మాట్లాడు చున్నాడు".

యాకోబు చెప్పుచున్నాడు, ఇదిగో ఐగుప్తులో ఆహారముందని నేను విన్నాను మనము చావక బ్రతుకునట్లు మీరు అక్కడకు వెళ్లి మిమ్మల్ని మీరు తగ్గించుకొని ఆహారము కొనుక్కొని రండి అని చెప్పెను. ఈ ఆహారము దేవుని వాక్యము అది జీవమునిచ్చును. జీవాహారము నేనే అని యేసు చెప్పియున్నాడు. వారు తమ్మును తాము తగ్గించుకొని ఐగుప్తు వెళ్ళినప్పుడు వారు ఎవరిని కనుగొన్నారో గెస్ చెయ్యండి. (ఆదికాండము 42:6 చూడండి) అప్పుడు యోసేపు ఆ దేశమంతటి మీద అధికారియై యుండెను. యెషయా 60 "లెమ్ము తేజరిల్లుము యెహోవా మహిమ నీమీద ప్రకాశించుచున్నది, ఆయన జనములను నీ యొద్దకు తీసుకొని వచ్చును. రాజులు తమ ఐశ్వర్యముతో నీ యొద్దకు వచ్చి నీ యెదుట మోకరిల్లుదురు". నిన్ను ద్వేషించిన వారు నిన్ను బాధపెట్టినవారు నీయొద్దకు వచ్చి నీకు నమస్కారము చేస్తారు ఎందుకనగా వారు క్రీస్తును చూస్తున్నారు.

***అప్పుడు యోసేపు ఆ దేశమంతటి మీద అధికారియై యుండెను. అతడే ఆ దేశ ప్రజలందరికిని ధాన్యమమ్మకము చేయువాడు గనుక యోసేపు సహోదరులు వచ్చి ముఖములు నేలను మోపి అతనికి వందనములు చేసిరి. యోసేపు తన సహోదరులను చూచి వారిని గురుతు పట్టి వారికి అన్యుని వలె కనబడి వారితో కఠినముగా మాటలాడెను"***

యోసేపుకు వారు తన సహోదరులని తెలుసు కాని వారికి యోసేపు అని తెలియదు. దేవుడు కొంతమందిని మన యొద్దకు తీసుకు వస్తాడు. మనమెవరిమో వారికి తెలియదు. మీరు ఎవరో వారికి తెలియదు. యోసేపు దగ్గరకు వారి సహోదరులు వచ్చారు కాని యోసేపు తన గురించి వారికి తెలియపరచుకోలేదు. కాని ఒక రోజు వచ్చింది అప్పుడు తన గురించి తెలియచేసుకున్నప్పుడు యోసేపు వారిని క్షమించిన విధానమును బట్టి (వారు క్రీస్తును చూచారు) వారి సహోదరు లందరూ ఏడ్చారు యోసేపుతో సహా. యోసేపు అధికారియై యున్నాడు కాబట్టి అతను కలిగియున్న వాక్యము కష్ట సమయంలో వారిని పోషించింది.

ఐగుప్తు రాజైనటువంటి ఫరో మాత్రమే యోసేపును అతని రాజ్యమంతటిమీద అధికారిగా ఎన్నుకున్నాడు. దేవుడు అంటున్నాడు, నా ఆత్మీయ ప్రపంచానికి అధికారులను ఎన్నుకొనేది నేనే, అది నీతియుక్తమైన యాజకత్వమౌతుంది. జాదోకు కుమారులైనటువంటి లేవీయులు నీతియుక్తమైన యాజకులుగా ఉన్నారు. శరీర సంబంధమైన పరిచర్య కాదు వారు దేవుని మనస్సుతో కూడిన పరిచర్య ప్రభుత్వాన్ని ఈ భూమి మీద స్థాపించడమే ఆయన ఉద్దేశ్యమై యున్నది.

ప్రకటన 19:11-13 **"మరియు పరలోకము తెరవబడి యుండుట చూచితిని. అప్పుడదిగో, తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దానిమీద కూర్చుండి యున్నవాడు నమ్మకమైన వాడును సత్యవంతుడును అను నామము గలవాడు. ఆయన నీతిని బట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించు చున్నాడు. ఆయన నేత్రములు అగ్ని జ్వాల వంటివి. ఆయన శిరస్సు మీద అనేక కిరీటములుండెను. వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు. అది ఆయనకే గాని మరి యెవనికిని తెలియదు. రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొని యుండెను. మరియు దేవుని వాక్యము**

**అను నామము ఆయనకు పెట్టబడి యున్నది''.**

మీరే దేవుని వాక్యమై యున్నారు అనే విషయాన్ని నేను ఇక్కడ చూడగలుగుచున్నాను. దేవుడు ఆదిలో ఆయన వాక్కు ద్వారా సమస్తాన్ని సృష్టించాడు. 14 వ వచనము ''పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱములెక్కి ఆయనను వెంబడించు చుండిరి. ఇది మనస్సు యొక్క పరిశుద్ధత, నీతికి సాదృశ్యముగా ఉంది.

ప్రకటన 11:15-16 **'' ఏడవ దూత బూర ఊదినప్పుడు పరలోకములో గొప్ప శబ్దములు పుట్టెను- ఆ శబ్దములు ఈ లోక రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యమును ఆయెను; ఆయన యుగయుగముల వరకు ఏలుననెను''.** తండ్రి సమాప్తము చేసినప్పుడు క్రీస్తే ఈ మొత్తం ప్రపంచాన్ని యుగయుగాలు పరిపాలన చేయును. 16 వ వచనము **''అంతట దేవుని యెదుట సింహాసనాసీనులగు ఆ ఇరువది నలుగురు పెద్దలు సాష్టాంగపడి దేవునికి నమస్కారము చేసి''** యాజకత్వము. వారు వారి కిరీటములు వదిలి దేవుని ఆరాధిస్తున్నారు. **17 18 వచనాలు ఈ విధంగా చెప్పుచున్నాయి, '' వర్తమాన భూతకాలములలో ఉండు దేవుడవైన ప్రభువా, సర్వాధికారీ, నీవు నీ మహాబలమును స్వీకరించి యేలుచున్నావు గనుక మేము నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాము. జనములు కోపగించి నందున నీకు కోపము వచ్చెను. మృతులు తీర్పు పొందుటకును, నీ దాసులగు ప్రవక్తలకును, పరిశుద్ధులకును, నీ నామమునకు భయపడువారికిని తగిన ఫలము నిచ్చుటకును, గొప్పవారేమి కొద్దివారేమి భూమిని నశింప చేయువారిని నశింప చేయుటకును సమయము వచ్చియున్న దని చెప్పిరి.** ఇదే ఇప్పుడు జరుగుచున్నది. 19 వ వచనము''**మరియు పరలోకమందు దేవుని ఆలయము తెరువబడగా దేవుని నిబంధన మందసము ఆయన ఆలయములో కనబడెను. అప్పుడు మెరుపులును ధ్వనులును ఉరుములును భూకంపములును గొప్ప వడగండ్లును పుట్టెను''. హెబ్రీ 12 లో చెప్పినట్లుగా ఆయన రాజ్యము స్థాపించబడేంత వరకు ఆయన ప్రతిదానిని కంపింప చేయును.** యెషయా 3:13-15 **''యెహోవా వాదించుటకు నిలువబడి యున్నాడు జనములను విమర్శిం చుటకు లేచి యున్నాడు. యెహోవా తన జనుల పెద్దలను వారి యధిపతులను విమర్శింప వచ్చు చున్నాడు. మీరే ద్రాక్షాతోటను తినివేసితిరి మీరు దోచుకొనిన దరిద్రుల సొమ్ము మీ యిండ్లలోనే ఉన్నది. నా ప్రజలను నలగగొట్టి మీరేమి చేయుదురు? బీదల ముఖములను నూరి మీరేమి చేయుదురు? అని ప్రభువును సైన్యములకధిపతియునైన యెహోవా సెలవిచ్చుచున్నాడు.** దేవుడు పురాతన కాలమునకు వెళ్లి ప్రజలను ఆత్మలో పేదవారుగా చేసిన వారితో డీల్ చేస్తున్నాడు (యెషయా 3:13-15). ఆయన మహిమ కొరకు ఆయన సమాధానాన్ని వారికివ్వడం కొరకు వారిని సరిచేస్తున్నాడు. నిత్యము ఆయన సమాధానము ఆయన సృష్టి అంతటిలోను ఏలుబడి చేయును. ఆమెన్.